01ATP09_01ATP09.qxd 09-04-2025 PM 11:04 Page 1



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 10 ఏప్రిల్ 2025 పేజీలు : 04

# చీని మార్కెట్ యార్డ్‌లో అధికారికంగా మోసం చేస్తున్న దళారులు

- ఎమ్మెల్యే, సిపిఐ బృందం ఆకస్మిక తనిఖీలో దళారుల మోసం బట్టబయలు
- ఐదు మంది బ్రోకర్ల చేతిలో మార్కెట్ మాయాజాలం
- బ్రోకర్ల సిండికేట్ తో రైతులకు అన్యాయం





అనంతపురం మార్కెట్ యార్డ్‌లో చీనీకాయలను పరిశీలిస్తున్న దృశ్యం

**అనంతపురం ఏప్రెల్ 09,(ప్రభాత వార్త బ్యూరో)**

అనంతపురం మార్కెట్ యార్డులో చీనీ రైతులకు దళారులచే జరుగుతున్న మోసం బట్టబయలు అయింది. బుధవారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, జిల్లా కార్యదర్శి సి. జాఫర్, రాష్ట్ర రైతు సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఎ. కాటమయ్య, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున, పండ్లు తోటల సంఘం జిల్లా అధ్యక్షులు అనంత రాముడు మార్కెట్ యార్డ్ ను ఆకస్మికంగా తనిఖీకి వెళ్లిన సందర్భంగా రైతులకు జరుగుతున్న మోసం బృందాన్ని ఆశ్చర్య పరిసింది. మార్కెట్‌యార్డ్‌ను స్థావరంగా చేసుకొని బ్రోకర్లు అధికారికంగా రైతుల నుండి దోచుకొంటుంన్నారనేది తనిఖీకి బుధవారం వెళ్లిన బృందానికి స్పష్టమైంది. తనిఖీకి వెళ్లిన వారి సమక్షంలో రైతులు తమ గోడును వెళ్లబోసుకున్నారు.కేవలం ఐదు మంది బ్రోకర్ల చేతిలోకి మార్కెట్ యార్డ్ బందీ అయిపోవడం ఏమిటి దుర్మార్గ మని ఎమ్మెల్యే దగ్గుబాటి జగదీష్ మార్కెట్ యార్డ్ అధికారికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఐదు కాకుండా కనీసం 50 మంది వ్యాపారస్తులు పాల్గొనే విధంగా చేయడంతో పాటు ఇక నుండి బహిరంగ వేలం జరిగేటట్లు పాలనా పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని నాయకులు రైతులకు హామి ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుబాటి రైతుల నుద్దేశించి మాట్లాడుతూ మార్కెట్ యార్డులో జరుగుతున్న పరిణామాలపై గత నెల రోజులుగా తన సిబ్బందితో నిఘా ఉంచినట్లు ఆయన తెలిపారు. కేవలం ఐదు మంది వ్యాపారులు కూడబల్కొని ఈ తతంగానికి వడి గట్టారని విమర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ రైతు అనేక కష్టాలను అదిక మించి పండించిన చీనీ పంటను తక్కువ రేటుతో కొనుగోలు చేయడం ఇతర మార్కెట్ యార్డులో నున్న రేటు ఉన్నప్పటికీ ఇక్కడ మాత్రము రేటు పెంచక పోవడం బ్రోకర్ల వంశమైన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి ఇక్కడ జరుగుతున్న మోసం పై విచారణ చేపట్టాలని జగదీష్ డిమాండు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతు నుండి 4 శాతం కమీషన్ వసూలు చేయాల్సి ఉండగా ఇక్కడ పది శాతం వరకు వసూలు అన్యాయమన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ రైతులకు జరుగుతున్న మోసానికి బాధ్యులను గుర్తించి చర్యలు చేపట్టాలని రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన మార్కెట్ యార్డ్ అధికారులు దుష్ట చర్యలకు పాల్పడటం అన్యాయ మన్నారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున మాట్లాడుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో జరుగుతున్న మోసాల పై రైతులు నుంచి ఫిర్యాదు తీసుకొని అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని రైతు సంఘం నాయకులు ప్రతి రోజు మార్కెట్ యార్డ్ ను సందర్శించండం జరుగుతుందని రైతు పక్షాన ఎంతటి ఉద్యమానైనా చేస్తుందని మల్లికార్జున హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బండి రామకృష్ణ,శ్రీనివాసులు,ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం మైదానంలో రాష్ట్ర హాకీ పోటీలు

- హాకీ పోటీ విజేతలకు ట్రోఫీలు, పథకాలు అందజేసిన ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.



విజేతలకు బహుమతులు పంపిణీ చేస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్





సభలో మాట్లాడుతున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

**ధర్మవరం టౌన్, ఏప్రిల్ 09 (ప్రభాతవార్త)**

పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల ఆరవ తేదీ నుంచి 9వ తేదీ వరకు రాష్ట్ర హాకీ పోటీలు నిర్వహించారు. నాలుగు రోజులపాటు నిర్వహించిన ఈ హాకీ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా హాకీ క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చూపడం జరిగింది. బుధవారం చివరి రోజున సెమీఫైనల్, ఫైనల్ నిర్వహించారు. సెమీ ఫైనల్ లో తిరుపతి కాకినాడ (01), అన్నమయ్యకడప (45), కాకినాడ కడప (20), అన్నమయ్య తిరుపతి (31),(సూట్ అవుట్) సెమీఫైనల్ పోటీలు జరిగాయి. తదుపరి ఫైనల్ పోటీల్లో కాకినాడ కడప (20), విన్నర్స్ గా కాకినాడ, సెకండ్ లో కడప జిల్లా, థర్డ్ లో అన్నమయ్య జిల్లా కైవాసం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొని, హాకీ క్రీడలో పాల్గొన్న వారందరికీ కూడా అభినందన శుభాకాంక్షలు తెలుపుతూ, గెలుపొందిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేసి పథకాలు మరియు ట్రోఫీలు అందించారు. ఈ హాకీ పోటీలను విజయవంతం చేసిన వారందరికీ కూడా వారు కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హాకీ టర్ఫ్ కోర్టును వీలైనంత త్వరలో ధర్మవరంలో ఏర్పాటు చేస్తారని వారు హామీ ఇచ్చారు. ధర్మారంలో ఏ క్రీడలైనా సరే రాష్ట్ర జాతీయ స్థాయికి వెళుతుండడం నిజంగా నిర్వాహకులు యొక్క కృషి శ్రమ అని తెలుపుతూ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చాణిక్య రాజు, కోశాధికారి తామస్ పీటర్, హాకీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్, సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు గౌరీ ప్రసాద్, ఉడుగుల రామచంద్ర, ఊకా రాఘవేంద్ర, మహమ్మద్ అస్లాం, ట్రెజరర్ అంజన్న, అరవింద గౌడ్, చందు, డైరెక్టర్లు మారుతీ ప్రసాద్, ఇర్షాద్, అమురుద్దీన్, కిరణ్, జిల్లా హాకీ కోచ్, జిల్లాల హాకీ అధ్యక్షులు,కార్యదర్శులు పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేష్, మైనార్టీ నాయకులు, డోలా రాజారెడ్డి, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, పోతుకుంట రాజు, శ్యామ్ రావు, కంచం లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

# కూని రామలింగేశ్వర స్వామి కళ్యాణ మండపం నిర్మాణ నిధులు

# రూ.15 లక్షలు వైసీపీ నేత స్వాహ

- ఆలస్యంగా వెలుగు చూసిన వైసీపీ నేత అవినీతి బాగోతం
- పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్న ఆలయ కమిటీ సభ్యులు
- కాజేసిన నిధులు తిరిగి ఇస్తామన్న వైసీపీ నేత..?
- విలేకరుల సమావేశంలో వాల్మీకి నేతల ఆరోపణలు



విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న వాల్మీకి నాయకులు



కళ్యాణమంటపాన్ని కమిటీ సభ్యులు నిర్మించిన పోస్టర్లను ప్రదర్శిస్తున్న దృశ్యం

**అనంతపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని సెట్టూరు మండలం యాటకల్లు గ్రామంకు చెందిన కుని రామలింగేశ్వర స్వామి కళ్యాణ మండపం నిర్మాణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, రాష్ట్ర బీసీ సెల్ విభాగం నాయకుడు నారాయణపురం వెంకటేశులు పాల్పడిన రూ .15 లక్షల అవినీతి బాగోతం వెలుగు చూసిందని తెలుగుదేశం పార్టీ వాల్మీకి నాయకులు ఆరోపించారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రిటైర్డ్ ఆర్డీవో ఈశ్వరయ్య, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ కళ్యాణదుర్గం వై. పి. రమేష్ నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెట్టూరు మండలం యాటకల్లు గ్రామంలో ఉన్న కుని రామలింగేశ్వర స్వామి దేవాలయ కళ్యాణమండపం నిర్మాణం కోసం అప్పట్లో ఎంపీగా ఉన్న తలారి రంగయ్య తన ఎంపీ లార్డ్స్ నుండి రూ .15 లక్షలను మంజూరు చేసి, కళ్యాణదుర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నారాయణపురం వెంకటేశులకు కళ్యాణ మంట్నప నిర్మాణ కాంట్రాక్టును అప్పగించారన్నారు. గుడికట్టు అన్నదమ్ముల సభ్యులలో ఒకరుగా ఉన్న కాంట్రాక్టర్ వెంకటేశులు కళ్యాణమండపం నిర్మాణాన్ని చేపట్టవలసి ఉందని తెలిపారు. అయితే ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో పోటీచేసిన టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు యాటకల్లో పర్యటనలో కుని రామలింగేశ్వర స్వామి కళ్యాణ మండప నిర్మాణానికి తన సొంత నిధుల నుండి 15 లక్షల రూపాయలను కమిటీకి అందజేశారు. ఈ నిధులతో గుడికట్టు కమిటీ సభ్యులు కళ్యాణమండపాన్ని పైకప్పు వరకు నిర్మించారు. అయితే ఎంపీ లార్డ్స్ నిధులతో ఈ కళ్యాణ మండపాన్ని నిర్మించినట్లు అధికారులతో కుమ్మక్కై, ఎంపీ తలారి రంగయ్య అండదండలతో వైసిపి నేత నారాయణపురం వెంకటేశులు గత సంవత్సరం సెప్టెంబర్ 3వ తేదీన బిల్లు చేయించుకుని నిధులను డ్రా చేసుకున్నారని ఆరోపించారు. వైసిపి నేత అవినీతి బాగోతం ఇటీవల వెలుగు చూసిందని పేర్కొన్నారు. ఈ సంఘటనపై తాము పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమాచారం అందుకున్న వైసీపీ నేత నారాయణపురం వెంకటేశులు తాను కాజేసిన నిధులను తిరిగి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని చరవాణిలో వివరించినట్లు వారు పేర్కొన్నారు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన నాయకుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఉంటూ ఆదర్శ పురుషుడు శ్రీరామ గుడికి కళ్యాణమండపం నిర్మించే నిధులను కాజేయడం తీవ్రంగా పరిగణిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిగల్లు రామాంజనేయులు, యాటకల్లు నీరుగంటి రామచంద్ర, సీనప్ప, చాపిరి రామస్వామి, పెన్నప్ప పాల్గొన్నారు.

# వైయస్ జగన్ మైండ్ ఎప్పుడో దొబ్బింది

ఒక పోలీసు అధికారిపై చేసిన వ్యాఖ్యలు వారంలోపు వెనక్కి తీసుకోవాలి: ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న విప్ కాలవ, ఎమ్మెల్యేలు

**అనంతపురం, ఏప్రిల్ 9, (ప్రభాతవార్త బ్యూరో)**

వైకాపా అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైండ్ ఎప్పుడూ దొబ్బిందని ఆయన ఇంకా కోల్పోలేదని, ఒక బీసీ పోలీస్ అధికారిపై చేసిన వ్యాఖ్యలను వారం లోపల వెనక్కి తీసుకోకపోతే రాజకీయ పోరాటమే చేయాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు.అనుకోకుండా జరిగిన ఓ హత్యను వైకాపా అధినేత జగన్ సొంత రాజకీయ ప్రాబల్యానికి వాడుకోవాలని చూడటం అత్యంత నీచమైన చర్యగా ఆయన అభివర్ణించారు. అనంతపురంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేఖరుల సమావేశంలో రామగిరి పర్యటనలో జగన్ వైఖరినని కాలువ శ్రీనివాసులు తూర్పారబట్టారు. బిసి సామాజిక వర్గానికి చెందిన లింగమయ్య హత్య అనుకోని సంఘటన మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ సంఘటన పట్ల స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునితతో పాటు టిడిపి నాయకులు అప్పుడే తీవ్రంగా కండించడం జరిగిందన్నారు. దుర్గటనకు పాల్పడ్డ నిందితులను కేవలం 48గంటలోపే పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. చట్ట ప్రకారం తమపని తాము చేసుకుపోయే సంపూర్ణ స్వేచ్చను పోలీసులకు కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు. అయితే....లింగమయ్య కుటుంబ పరామర్శ పేరుతో మంగళవారం రామగిరికి వచ్చిన

మిగతా 2లో...

# 3,800 గ్రామాలలో విన్సెంట్ ఫెర్రర్ 105వ జయంతి వేడుకలు

- బత్తలపల్లిలో విన్సెంట్ ఫెర్రర్ సమాధిని సందర్శించిన అన్నే ఫెర్రర్ - అనంతపురంలో జరిగిన కార్యక్రమంలో మాంచో ఫెర్రర్





విన్సెంట్ ఫెర్రర్ జయంతి సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న మాంచోఫెర్రర్, విశాల ఫెర్రర్ తదితరులు దృశ్యాలు





**అనంతపురం, ఏప్రిల్ 9, (ప్రభాతవార్త బ్యూరో)**

ఆర్డిటి వ్యవస్థాపకుడు, ఉమ్మడి అనంతపురం జిల్లా అభ్యున్నతి కోసం అహర్నిశలు పనిచేసిన దివంగత విన్సెంట్ ఫెర్రర్ 105 వ జయంతి వేడుకలు బుధవారం భారీ ఎత్తున జరిగాయి.. ఆర్డిటి కార్యక్రమాలు ఉన్న ఆంధ్ర, తెలంగాణ జిల్లాల్లో దాదాపు 3,800 గ్రామాల్లో విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలను అభిమానులు జరుపుకోవడం విశేషం. ఈ సందర్భంగా విన్సెంట్ ఫెర్రర్ చేసిన అభివృద్ధి ,సేవ కార్యక్రమాలను నెమరు వేసుకున్నారు. ప్రజలచే అట్టడుగు స్థాయి చొరవ అయిన ఖిఇండియా ఫర్ ఇండియాఖి చొరవలో భాగంగా ప్రజలు తమ సేవా హుండీలను నిర్వహించడం, హుండీలో డబ్బులు వేయడం, మళ్లీ తీయడం, ఆర్‌డిటికి విరాళాలు ఇవ్వడానికి ప్రజలు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కలిసి వచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు అని ప్రాంతాల్లో 1,60,000 హుండీలను తెరిచినట్లు ఆర్డిటి వర్గాలు తెలిపారు. అనంతపురంలోని ఆర్‌డిటి ప్రధాన క్యాంపస్‌లో జరిగిన వేడుకల్లో, ఆర్‌డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మోంచో ఫెర్రర్ మాట్లాడుతూ, మా తండ్రి విసెంట్ ఫెర్రర్ జయంతి సందర్భంగా ఆయనను మేము గుర్తుంచుకుంటాము అన్నారు. ఆయన జీవితం, పని మరియు విలువలు మన దైనందిన జీవితాల్లో, ప్రజల కోసం మేము చేసే పనిలో మాకు మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయి అని మంచో అభిప్రాయపడ్డారు. ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సహ వ్యవస్థాపకురాలు అన్నే ఫెర్రర్, బత్తలపల్లిలోని విసెంటె సమాధి స్థలాన్ని సందర్శించి,బత్తలపల్లి ఆసుపత్రిలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. అనంతపురం, సత్య సాయి జిల్లాల్లోని వివిధ గ్రామాలలో జరిగిన వేడుకల్లో ఆర్డిటి మహిళా సాధికారత డైరెక్టర్ విశాల ఫెర్రర్, ఇతర డైరెక్టర్లు సిబ్బంది పాల్గొని విన్సెంట్ ఫెర్రలు చేసిన సేవలను, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుచేసుకొని భవిష్యత్తులో ఆయన ఆశలను, లక్ష్యాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని అభిప్రాయపడ్డారు.

# పనులన్నీ పూర్తి చేయాలన్న లక్ష్యం పెట్టుకుని పనులు చేస్తున్నాం

- సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో సంక్షేమాన్ని, అభివృద్ధిని సమతూకంలో ముందుకు తీసుకెళ్తాం



ప్రజల సమస్యలు వింటున్న మంత్రి, కలెక్టర్



సభకు హాజరైన ప్రజలు

**బెలుగుప్ప, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలోని వాసవి కళ్యాణమండపం పక్కన ఉన్న స్థలంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌లు పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే పనులన్నీ పూర్తి చేయాలన్న లక్ష్యాన్ని పెట్టుకుని పని చేస్తున్నామని, 70 రోజుల్లో హంద్రీనీవా కాలువ వెడల్పును పూర్తి చేయాలని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో కలిసి మంత్రి ప్రజల నుంచి 713 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాజకీయాల్లో 30 ఏళ్ల సుదీర్ఘ ప్రస్తావన చేసిన తనకు మీరు అందించిన అవకాశంతో తాను ఈ స్థాయికి చేరుకున్నానని, తాను ఎక్కడ ఉన్నా గుండెచప్పుడు నియోజకవర్గంలోని పల్లెల్లోనే ఉంటుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సంవత్సరంలో పనులన్నీ పూర్తి చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రానికి మ ంత్రి అయినా నియోజకవర్గానికి, జిల్లాకు మొదటి కూలీగా పని చేస్తానని తనలో మార్పు రాదని, హంద్రీనీవా కాలువకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక ప్రాజెక్టుకు 3,800 కోట్లకుపైగా నిధులతో మొదటి, రెండవ దశలో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 70 సంవత్సరాల్లో ఇంత పెద్ద ఎత్తున నిధులు ఏ ప్రాజెక్టుకు విడుదల చేయలేదన్నారు. జిల్లా ప్రజల రుణం తీర్చుకోవడానికి ఈ ప్రాజెక్టు చేపట్టడం జరిగిందన్నారు. పై నుంచి నీరు వస్తేనే బెలుగుప్ప మండలానికి రాయదుర్గం, కళ్యాణదుర్గం, బిటి ప్రాజెక్టుకు నిల్వ నీరు పోతాయని ప్రధానంగా 70 రోజుల లక్ష్యంతో హంద్రీనీవా కాలువ వెడల్పు చేయడం జరిగిందన్నారు. 2014 సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలో వచ్చిన తర్వాత ఇరిగేషన్ మంత్రిని తీసుకొచ్చి కాలువపై తిప్పి సమస్యల పరిష్కారం కోసం ఆరు మోటార్లను పనులు చేయడానికి చేశాడని, ఈ రోజుకు ఆరు మోటార్ల ద్వారా నీరు రావడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలలో ఈ ప్రాజెక్టుకు ఒక గంప మన్నుకూడా వేయలేదని హంద్రీనీవా పనులు ప్రారంభమై 70 రోజుల్లోనే పూర్తి చేశామన్నారు. ప్రాజెక్టుకు 10 నుంచి 12 మోటార్లు కూడా ఆన్‌చేసేలా పని చేస్తామన్నారు. మండలానికి గోళ్ల గ్రామం నుంచి రహదారికి నిధులు మంజూరు అయ్యాయని, కాలవపల్లి నుంచి జీడిపల్లికి రోడ్డుకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించి వచ్చే ఆదాయం పన్నులు వసూలు ఆదాయం మొత్తం జీతాలకు పింఛన్లకు సరిపోతాయని, పాత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టేందుకు సరిపోతుందని, ఒక్కరూపాయి కూడా మిగలడం లేదని అన్నారు. ప్రజలు సహకారంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రాంలో సంక్షేమాని ్న, అభివృద్ధిని సమతూకంలో తీసుకెళ్తామన్నారు. తల్లికి వందనం కార్యక్రమం రాబోయే రెండు నెలల్లో పాఠశాల ప్రారంభించేలోపు డబ్బు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు రామకృష్ణారెడ్డి, మలోలా, వసంతబాబు, తిప్పేనాయక్, మల్లికార్జున, ఉమామహేశ్వరమ్మ, ఎంపిపి పెద్దన్న, సర్పంచు సాలీబాయ్, వైస్ ఎంపిపి పుష్పవతి, ఎంపిటిసి శకుంతలబాయి, రామసుబ్బారెడ్డి, శ్రీనివాసులు యాదవ్, వెంకటస్వామి, నాగరాజునాయుడు, కుష్బుకొఠారి, రఘునాథరెడ్డి, దేవి, రామచందర్‌రెడ్డి, ఈశ్వరయ్య, వాణిశ్రీ, షర్మిల, లక్ష్మినారాయణ, మండల నాయకులు పెద్ద తిప్పయ్య, మల్లికార్జున, మండల కన్వీనర్ ప్రసాద్, తిమ్మప్ప, రామ్మోహన్ చౌదరి, రాధాకృష్ణ, విజయ్‌కృష్ణ, మాజీ జడ్పిటిసి నారాయణస్వామి, నరగన్న, ధనుంజయ, శివ, బాలాజీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుధాకర్ కాకీ టూ కద్దర్

- మీ కలలు కల్లలే
- జగన్ వ్యాఖ్యలు కాకీ చొక్కాలు టీడీపీకి తాకట్టు పెట్టిన వారికే
- రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్ కాకీ టూ.. కద్దర్‌కు పరిటాల సునీత సహకారంతో అవుతానని కలలు కంటున్నాడని, కొడుకుకు ఎమ్మెల్యే టికెట్, కార్పొరేషన్ పదవి ఇప్పించుకోలేక పోయారని నీ కలలు కళ్లలుగానే వారిని నమ్ముకుంటే మిగిలిపోతాయని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా వైసిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రామగిరి మండలంలో ఎస్ఐ సుధాకర్ అనే వ్యక్తి పరిటాల సునీత వద్ద శాంతి భద్రతలను తాకట్టు పెట్టడం మూలంగానే మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రామగిరికి రావాల్సి వచ్చిందన్నారు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి భద్రతకు దాదాపు 1000 మంది పోలీసులు రామగిరి ఎంపిపి ఎన్నికల సమయంలో 300 మంది పోలీసులు విధులు నిర్వర్తించి రాష్ట్ర మీడియాను ఆకర్షించే పరిస్థితి ఏర్పడటానికి ఎస్ఐ సుధాకర్ యాదవ్, పరిటాల సునీత వద్ద కాకీ చొక్కాను తాకట్టు పెట్డం వల్లనే ఏర్పడిందన్నారు. అంతేకాకుండా మండలంలో వాంతి భద్రతలను కాపాడటంతో వైఫల్యం చెంది టిడిపికి అనుకూలంగా వ్యవహరించడం వల్లే కురుబ లింగమయ్య హత్యకు దారి తీసే పరిస్థితి ఏర్పడిందన్నారు. రామగిరి మండలంలో దౌర్జన్యాలను ఎండగట్టి భవిష్యత్తులో ఇలాంటి రాజకీయ హత్య మరొకటి జరగకూడదన్న సందేశాన్ని పంపడానికి మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రామగిరికి వచ్చారన్నారు. టిడిపి నేతలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా వేలాది మంది స్వచ్ఛందంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు విచ్చేశారన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కాకీ చొక్కాలు టిడిపి వద్ద తాకట్టు పెట్టిన వారిని ఉద్దేశించి ఘ్యాటువ్యాఖ్యలు చేశ్యారే తప్పా నిజాయితీతో నిబద్ధతతో పనిచేసే పోలీసులను ఉద్దేశించి కాదన్నారు. మాజీ సీఎంను ఉద్దేశించి ఎస్ఐ సుధాకర్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు సమాజం హర్షించే విధంగా లేవన్నారు. ఎస్ఐ సుధాకర్ యాదవ్ అవినీతితో ఆస్తులు సంపాదించారని, చిలమత్తూరు వద్ద ఫాం హౌస్ కొనేందుకు డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి, అక్కడ కోళ్ల ఫాం ఏర్పాటుతోపాటు రామ్‌నగర్‌లో పెంట్ హౌస్ కొనేందుకు, కర్నూలు వద్ద మీ బంధువుల పేరుతో అపార్ట్‌మెంట్ కొనేందుకు నీ తండ్రికి ఉన్న 5 ఎకరాల్లో వ్యవసాయ పనులు చేస్తూ ఇచ్చిన డబ్బులతో కొన్నావా అని ఆయన ప్రశ్నించారు. కురుబ లింగమయ్య హత్య కేసులో ఎస్ఐ సుధాకర్ యాదవ్ కేసును నీరుగార్చే ప్రయత్నం చేశారని, కేసు నమోదులోనే 11 లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. ఎస్ఐ వ్యవహార శైలి అవినీతిపై తాము ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయబోతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి, న్యాయవాది నాగన్న, జడ్పిటిసి జూటూరు చంద్ర, యువజన విభాగం సత్యసాయి జిల్లా అధ్యక్షులు గంగుల సుధీర్‌రెడ్డి, నాయకులు నీరుగంటి నారాయణరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, బిల్లే మంజునాథ్, మీనుగ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# కంబదూరు మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది కొరత

### అటకెక్కుతున్న ప్రజా సమస్యలు

**కళ్యాణదుర్గం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**



కంబదూరు మండల పరిషత్ కార్యాలయం

కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధి లోని కంబదూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సిబ్బంది కొరత కారణంగా ప్రజా సమస్యల పరిష్కారంలో తీవ్రమైన జాప్యం జరుగుతుందని మండల ప్రజలు వాపోతున్నారు. మండలంలో 12 పంచాయితీలు 42 హాబిటేషన్ గ్రామాలు ఉండగా 16 సచివాలయాలు ఉన్నాయి. అయితే కేవలం పంచాయితీరాజ్ కార్యదర్శులు ముగ్గురు మాత్రమే ఉండటంతో ప్రజా సమస్యలు సత్వర పరిష్కారం కావడంలేదని ఆరోపిస్తున్నారు. దీంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పెన్షన్ పంపిణీ జాతకం జరిగేందుకు అవకాశం ఉందని అలాగే సర్వే కార్యక్రమాలు కూడా సజావుగా సాగడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఏవో తిప్పయ్య వివరణ: కంబదూరు మండల ప్రజా పరిషత్ కార్యనిర్వాహక అధికారి (ఏవో) తిప్పయ్యను ప్రభాతవార్త వివరణ కోరగా మండల పరిషత్ అధికారిగా ఇంచార్జ్ అధికారి ఉన్నారని, ఏవోగా తాను, జూనియర్ అసిస్టెంట్ మాత్రమే ఉన్నామని ఏవో తిప్పయ్య తెలిపారు. మరో రెండు మూడు నెలలలో ఇన్చార్జి ఎంపీడీవో బుడెన్న పదవి విరమణ చేయబోతున్నారని, జూనియర్ అసిస్టెంట్ గా ఉన్న అధికారి పనిలో సామర్థం ఉండటం లేదని అభిప్రాయపడ్డారు. దీంతో అన్ని బాధ్యతలు తాను ఒక్కడి నిర్వహించడం ఇబ్బందిగా ఉన్న మాట వాస్తవమేనని పేర్కొన్నారు. ఇటీవల పదవి విరమణ పొందిన సీనియర్ అసిస్టెంట్ పోస్టు ఇప్పటికీ ఖాళీగానే ఉందని, ఇక్కడ ఉన్న టైప్ ఇస్తున్నావ్ బదిలీ చేయడంతో ఆ పోస్టు కూడా ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఎంపీపీ ద్వారా జిల్లా పరిషత్ చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్ళామని తెలిపారు. కంబదూరు మండల ప్రజలకు సత్వరమే సేవలు అందించేందుకు వీలుగా తగినంత సిబ్బందిని నియమించాల్సి ఉందని ఆయనఅభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పలువురు మండల ప్రజలు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు చర్యలు తీసుకొని మండల పరిషత్ కార్యాలయానికి ఖాళీగున్న పోస్టులను భర్తీ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గోనబావి గ్రామంలో ఘనంగా ఫాదర్ 105 జయంతి వేడుకలు

**గుమ్మఘట్ట ఏప్రిల్ 09 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఆయా గ్రామాల లో మరియు గోనబావి గ్రామమునందు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ గారి విగ్రహం వేదిక నందు ఫాదర్ 105 జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం అయినది డప్పు వాయిద్యాలతో సంబరాలతో ఫాదర్ కాలనీ యందు ఊరేగింపుగా వెళ్లడమైనది ఎంతో సంతోషముతో జయంతి వేడుకలు కొరకు శోభలంకరణ చేసుకు న్నారు మానవతవాది పేదల పెన్నిధి సహాయం చేయడం నిర్వచనం మార్గదర్శకుడు ఈ వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఇంకా అనేక ప్రాంతాలలో బడుగు బలహీన వర్గాలకు ఆశ దీప వెలుగుదై విద్య వైద్య గృహములు అనేక అభివృద్ధి కార్యక్రమ ములను నిస్వార్థముగా ఊపిరి పోయేంతవరకు పేదలను గురించి ఆలోచించి నిరుపేదలను ఉన్నత స్థాయికి దేవుని కృపలో ఎదిగించిన మహనీయుడు మంచితనమునకు మారుపేరుగా ఉండి స్పెయిన్ దేశంలో పుట్టి అనంతపురం జిల్లాలో అనేక సేవా కార్యక్రమములు, చేసి మా జీవితాలని వెలిగించినాడు అని వక్తలు మరియు కాలనీ ప్రజలు గుర్తుచేసుకొని ఫాదర్ గారి 105వ జయంతి వేడుకలు పెద్ద ఎత్తున కేక్ కట్ చేసుకుని సంబరాలు చేసుకోవడం అయినది రానున్న రోజులలో ఫాదర్ గారి ఆశయాలను, కొనసాగించాలని చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు కమ్యూనిటీ మెంబర్లు మహిళలు యూత్ చిన్నారులు అనేకులు అధిక సంఖ్యలో పాల్గొని కేకు స్వీట్లు ఆనందంతో సంబరాలు చేసుకోవడం జరిగింది

# ఘనంగా విన్సెంట్ ఫెర్రర్ జయంతి

**బ్రహ్మ సముద్రం.ఏప్రిల్.9 ప్రభాతవార్త**


పాదర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని అన్ని గ్రామాలయందు ఫాదర్ ఫెరర్ గారి జయంతిని ఘనంగా నిర్వహించారు. బ్రహ్మ సముద్రం మండల కేంద్రం నందు ఫెరర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు ఫాదర్ ఫెరర్ గారి నీ ఉద్దేశించి ప్రసంగిస్తూ. అనంతపురం జిల్లా యందు బడుగు బలహీన వర్గాలఆశా జ్యోతి ఫెరర్ అని జిల్లాలో బడుగులకు విద్య.వైద్యం.ఆర్థిక సాయం.గృహనిర్మాణం.తదితర రకాలసేవలను అందించి ప్రజల గుండెల్లో దేవుడై నిలిచాడ నీ తెలియచేశారు. ఈ కార్య క్రమంలో నెట్ వర్క్ లీడర్లు మరియ మ్మ .పార్వతి.సంఘం లీడర్లు.నింగమ్మ రాజక్క.సునీత.కమలమ్మ.హనుమక్క. మారెక్క.సి బి టి శ్యామ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సారా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు విస్తృత దాడులు

**కంబదూరు, ఏప్రిల్ 09, ప్రభాతవార్త**


సారా స్థావరాలపై దాడులు చేపడుతున్న పోలీసులు

నవోదయము 2.0 కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ మునిస్వామి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రేవతి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కంబదూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ అధికారులు, పోలీస్‌సిబ్బందితోకలిసి బుధవారం మండలంలోని రాళ్లపల్లి, రాళ్లఅనంతపురం, నూతిమడుగు,ములకనూరు గ్రామ శివారులో సార స్థావరాలపై విస్తృతంగా దాడులు నిర్వహించారు . ఈ సందర్భంగా 300 లీటర్ల నాటు సారా ఊటను ధ్వంసం చేశారు. నాలుగు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు సునీల్ కుమార్, అన్నపూర్ణ, కృష్ణమూర్తి, సబ్ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ శ్రీనివాసులు ,బాలకృష్ణ, దామోదర్, సివిల్ ఎస్సై ప్రవీణ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన పది మూల్యాంకనం

**కొత్తచెరువు ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఈనెల 03 తేదీ నుంచి0 9వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనం నిర్వహించడంజరిగిందినీ డీఈవో జికృష్ణప్ప తెలపారు ఈమూల్యాంకనానికి జిల్లాలో 950మంది ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మొత్తం1,75,198 పరీక్ష జవాబు పత్రాలు మూల్యాంకనం చేయడంజరిగింది 7రోజులుపాటు జరిగిన మూల్యాంకనానికివిద్యాశాఖ మోలికవసతులు ఏర్పాటుచేయడం జరిగింది. మూల్యాంకరనానికి సహకరించిన విద్యాశాఖ అధికారులకు పోలీస్ సిబ్బందికి విద్యుత్ శాఖ అధికారులకు నాన్‌టీచింగ్‌స్టాఫ్‌కి ప్రతిఒక్కరికి డీఈవో కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలకు సేవ చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉంటుంది.

**కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 09 ప్రభాతవార్త:**


వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్న మాంచో ఫెర్రర్.

ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ పేరుతో పేదలకు సేవ చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉందని మాంచో ఫెర్రర్ పేర్కొన్నారు. బుధవారం ఫాదర్ ఫెర్రర్ 105వ జయంతి వేడుకలను ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ బద్దేనాయక్ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా హాజరైన మంచో ఫెర్రర్ మాట్లాడుతూ ఫాధర్ ఫెర్రర్ అడుగుజాడల్లో బుద్దేనాయక్ నడవడం, నియోజకవర్గంలో వేలాది మంది పేదలకు సేవ చేయడం చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ పేదల పెన్నిధిగా, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతిగా, అనంతపురం జిల్లా పేదరిక జిల్లా అన్ని గుర్తించి పేద ప్రజలకు ఫాధర్ ఫెర్రర్ చేసినటువంటి సేవా కార్యక్రమాల స్ఫూర్తితోనే నా వంతు సహాయంగా నా సహచార మిత్రబృందంతో కలిసి సేవా కార్యక్రమాలు చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ మాస్టారు బద్దేనాయక్ ఆర్డీటి సంస్థకు తన వంతుగా రూ.1,00,000చెక్కును ఆ సంస్థ డైరెక్టర్ మాంచో ఫెర్రర్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సురేష్, హరీష్, అబ్దుల్, కంబాల తిమ్మారెడ్డి, తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విన్సెంట్ ఫెర్రర్ జయంతి

**బొమ్మనహాల్.ఏప్రిల్.9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఉంతకల్ గ్రామంలో ఫాదర్ ఫెరర్ గారి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉంతకల్ సర్పంచ్ ముక్కన్న ఫాదర్ విన్సెంట్ ఫెరర్ గారి నీ ఉద్దేశించి ప్రసంగిస్తూ అనంతపురం జిల్లా యందు బడుగు బలహీన వర్గాలఆశా జ్యోతి ఫెరర్ అని జిల్లాలో బడుగులకు విద్య,వైద్యం,ఆర్థిక సాయం,గృహనిర్మాణం.తదితర మరెన్నో సేవలను అందించి ప్రజల గుండెల్లో దేవుడై నిలిచాడ నీ తెలియచేశారు. స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్డిటి వ్యవస్థాపక అధినేత విన్సెంట్ ఫాదర్ ఫెరర్ 105వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్య క్రమంలో సర్పంచ్ ముక్కన్న ఎంపీటీసీ వనజాక్షి రమేష్ ,టీచర్ కవిత,స్కూల్ విద్యార్థులు, కమిటీ సభ్యులు వన్నూరమ్మ గంగన్న మరియు గ్రామ పెద్దలు యువత యువకులు హ్యాపీ బర్తే చెప్పుతూ కేక్ కట్ చేయడం జరిగింది.

# గ్యాస్ ధరలను చమరు కంపెనీలు భరించాలి....

**డి.హీరేహాళ్, ఏప్రిల్ 09 ప్రభాతవార్త:**


మాట్లాడుతున్న కోరి మల్లికార్జున

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, లేదా చమరు కంపెనీలు భరించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఓబులాపురం సింగల్ విండో మాజీ అధ్యక్షుడు కోరి మల్లికార్జున డిమాండ్ చేశారు. బుధవారం ఆయన డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని సందీప్ ట్రేడర్స్ కార్యాలయంలో ప్రభాతవార్తతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధర రూ.50లు పెంచుతూ తీసుకున్న నిర్ణయం సామాన్యులపై భారం పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పేద, ధనిక, మధ్యతరగతి అన్న తారతమ్యం లేకుండా ప్రతి కుటుంబం వంటకు గ్యాస్ పై ఆధారపడ్డారని సామాన్యులు ఇప్పటికే గ్యాస్ ధరను భరించలేకున్నారని, కేంద్ర ప్రభుత్వం పేదలపై కనికరం లేకుండా ఇలా పెంచడం ఎంత వరకు సమంజసమన్న విషయాన్ని కేంద్ర పెద్దలు ఆలోచించాలని ఆయన కోరారు. పెంచిన గ్యాస్ ధరను సామాన్యుడిపై బారం పడకుండా డిజిల్, పెట్రోల్‌ను భరిస్తున్న చమురు కంపెనీలు పెంచిన గ్యాస్ ధరను కూడా భరించేలా కేంద్రం చర్యలు తీసుకొని సామాన్యుడికి భారం తగ్గించి వారి మన్ననలు పొందాలని ఆయన తెలిపారు.

# ప్రకృతి విలయానికి నేలకొరిగిన మొక్కజొన్న పంట

### కురిసిన గాలి వర్షానికి నష్టపోయిన రైతన్నలు

### ప్రభుత్వమే ఆదుకోవాలని అంటున్న రైతన్నలు

**కణేకల్లు, ఏప్రిల్ 09 ప్రభాతవార్త:**


నేల మట్టమైన మొక్కజొన్న పంట

ప్రకృతి విలయానికి కణేకల్లు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం గాలి వానలకు మొక్కజొన్న పంట నేల మట్టం అయింది. దాదాపు వందలాది ఎకరాల్లో ఈ పంట నష్టపోయారు రైతన్నలు. బుధవా రం సాయంకాలం కురిసిన గాలివానలకు మండల పరిధిలోని కణేకల్లుక్రాస్ మరియు పుల్లంపల్లి, పూలచెర్ల, కొత్తపల్లి గ్రామాల్లోని మొక్కజొన్న పంట నేలకు ఒరిగింది. కొత్తపల్లి గ్రామానికి చెందిన హనుమంతరెడ్డి అనే రైతు నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశాడు. ఈ పంట మొత్తం నేల మట్టయింది. అలాగే పుల్లంపల్లి వీరేష్ అనే రైతు పొలం కూడా నేలమట్టమయింది. ఏపుగా పెరిగిన మొక్కజొన్న పంటను చూసి రైతు సంతోషపడేలోపే ప్రకృతి యమపాశంగా తయారై వాన గాలి రూపంలో రైతును చావు దెబ్బ కొట్టింది. కణేకల్లు మండలంలోని వందల ఎకరాల్లో పంట నష్టపోయుంటారని రైతులు తెలిపారు. అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వమే ఆదుకునేలా చేయాలని రైతులు కోరుతున్నారు.

# రైలు ఢీకొని వృద్ధుడి మృతి...!

**ధర్మవరం, ఏప్రిల్ 9(ప్రభాతవార్త)**


రైలు ఢీకొని మృతిచెందిన శంకర గోవిందు

ధర్మవరం పట్టణంలోని సిద్దయ్యగుట్ట సమీపంలో ఓ వృద్ధుడు రైలు ఢీకొని మృతిచెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. హిందూపురం రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎర్రిస్వామి తెలిపిన వివరాల మేరకు... సత్యసాయి నగరుచెందిన శంకర గోవిందు సిద్దయ్యగుట్టలో ఉన్న తల్లిని మాట్లాడించి తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గమద్యలోరైలు పట్టాలు దాటుతుండగా రైలు వచ్చి ఢీకొంది.ఈ ప్రమాదంలో శంకరగోవిందుకు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో గమనించిన స్థానికులు గమనించి శంకర గోవిందు అన్నదమ్ములకు సమాచారం అందించారు. వారు 108 సిబ్బందికి పోన్ చేయగా వారు వచ్చి శంకరగోవిందును పరీక్షించి మృతిచెందినట్టు నిర్ధారించారు. ఈ విషయం హిందూపురం రైల్వేహెడ్ కానిస్టేబుల్ ఎర్రిస్వామి కి సమాచారం తెలిపారు. సంఘటనాస్థలానికి ఆయన వచ్చి మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుని కుమారుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల పంపిణీ

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**


ఉపకరణాలను పంపిణీ చేస్తున్న ఎంపి, ఎమ్మెల్యే ఇతరులు

జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బుధవారం ఉపకరణాలను పంపిణీ చేశారు. అనంతపురం నగరంలోని కస్తూరిబా మున్సిపల్ బాలికల పాఠశాలలో, పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాదు, జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు,



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ ఇతరులు

సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శైలజలు మాట్లాడుతూ..ప్రత్యేక అవసరాలు గల పిల్లలు మిగతా పిల్లలతో పోలిస్తే ఎక్కువ శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని, వారికి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. వారు దురదృష్టవశాత్తు దివ్యాంగులుగా జన్మించారన్నారు. వారికి ప్రభుత్వంతో పాటు అధికారులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు చేయూతనందించి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలాగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. పిల్లలకు ట్రై సైకిళ్లు, రోలేటర్స్, బ్రెయిలీ కిట్స్, హియరింగ్ ఎయిడ్స్, వీల్ చైర్స్, టి.ఎల్.ఎం కిట్స్ పంపిణీ చేశారు. సుమారుగా రూ.22 లక్షలు విలువైన పరికరాలను 244 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు.

# బీసీ కుటుంబాన్ని ఆదుకోకుండా ఆరాచకాలు సృష్టించడానికే జిల్లాలో జగన్ పర్యటన...

### ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 09 ప్రభాతవార్త:**

ప్రశాంతంగా ఉన్న జిల్లాలో వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించి తన సైకో కార్యకర్తలతో ఆరాచకాలు సృష్టించడానికి పర్యయటించాడని తద్వారా అబివృద్ధి గురించి జనం మరిచిపోవాలనే సైకో ఆలోచనతో ఇలాంటి శవ రాజకీయాలు చేస్తున్నారని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మండిపడ్డారు. తన పర్యటనకు జనం రాకపోవడంతో డబ్బులిచ్చి తప్పతాగించి గుండాలను రామగిరికి తీసుకువచ్చి ఆరాచకాలు చేయించారన్నారు. బీసీ నాయకుడు లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించడం కేవలం రాజకీయాల కోసమేనని ఆ కుటుంబానికి కనీసం ఇప్పటివరకు ఆదుకున్న పాపానపోలేదన్నారు. మొత్తం జిల్లాలో బీసీలు ఎక్కువగా ఉన్నారని, అలాంటి చోట ఒక బీసీ పోలీసు అధికారిపై అసభ్యంగా అవమానకరంగా మాట్లాడటం చాలాదారుణమని, ఇలాంటి ఆరాచకాలను సృష్టించడం ద్వారా రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను అడ్డుకోవడం, జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లాలో ఉన్న బీసీలకు క్షమాపణ చెప్పకపోతే ఇప్పుడున్న 11సీట్లు కూడా రావని హెచ్చరించారు. 2024తో జగన్ శకం ముగుస్తుందన్నారు. మరో పదేళ్లు అధికారినికి దూరంగా ఉంచేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధనక్షుడు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్, మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ గౌస్ మొహిద్దీన్, శ్రీధర్‌చౌదరి, చౌలం మల్లికార్జున, గాజుల అదెన్న, గాజుల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ మైండ్ ఎప్పుడో దొబ్బింది

**మొదటిపేజీ తరవాయి...** జగన్ రాజకీయ లబ్ధికోసం నానాయాగీ చేశారన్నారు. 201924 మధ్య ఐదేళ్ల పాలనలో టిడిపి నేతలపై అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలకు గురిచేశారన్నారు. ఇంటి నుండి బయటకు వస్తే కేసులు పెట్టి భయానక వాతావరణాన్ని సృష్టించారన్నారు. ఆఖరుకుపార్టీ సోషల్ మీడియా వారిని కూడా వదలకుండా అక్రమ కేసులుపెట్టి వేదించారన్నారు. ఐదేళ్లు ఆటవిక రాజ్యం నడిపారని, ఆనంతలోను అనేక దౌర్జన్యాలు, దుర్మార్గాలు జరిగాయన్నారు. లింగమయ్య కుటుంబానికి ఎలాంటి ప్రయోజనం చేకూర్చకపోగా... వ్యక్తిగత స్వార్థ రాజకీయాలకు ఈ సంఘటన వాడుకోవాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. రామగిరి పర్యటనలో హెలిపాడ్ వద్దకు చొచ్చుకొచ్చిన సొంత పార్టీ కార్యకర్తలను నిలువరించలేక పోయారన్నారు.. పోలీసుల బట్టలు ఊడదీస్తానని అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. అగ్రవర్ణ దూరహంకారిగా పేరుపొందిన ఆయన రామగిరిలో పనిచేస్తున్న బిసి సామాజికవర్గానికి చెందిన పోలీసు అధికారిపై నోరు పారేసుకోవడం, నిందలు వేయటం పట్ల ఆగ్రహం వ్యక్తపరిచారు. అదే ఏ రెడ్డి సామాజిక వర్గానికీ చెందిన వారైతే అలా మాట్లాడగలరా..? అని ప్రశ్నించారు. రామగిరి పర్యటన సందర్భంగా పోలీసులు 11వందల మంది సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారని, అందులో ఎలాంటి భద్రత లోపం లేదన్నారు. హెలీప్యాడ్ వద్ద 250 మంది పోలీసులు ఉంటే జగన్ ను హెలికాప్టర్ దిగానివ్వకుండా వైసీపీ కార్యకర్తలు సైకోలుగా వ్యవహరిస్తూ డ్యూటీ లోవున్న పోలీసులపై రాళ్ళ దాడికి పాల్పడ్డారన్నారు. బిసి పోలీసు అధికారిపై జగన్ తక్షణమే తన మాటలు వెనక్కి తీసుకోవాలని. జగన్ పర్యటనలో ఆటంకాలు సృష్టించిన ఆ పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అలాంటి వాటికి చెక్ పడిందన్నారు. టీడీపీ నేర రాజకీయాలను ప్రోత్సహించదన్నారూ.

**ప్రజాస్వామ్యయుత పాలనను జగన్ ఓర్వలేకున్నారు ఎమ్మెల్యే సురేంద్రబాబు :** రాష్ట్రంలో ప్రజాస్వామ్యంగా మంచి పాలన అందిస్తున్న నారా చంద్రబాబు నాయుడు నేచురల్ లో కూటమి ప్రభుత్వం ను చూసి వైసిపి అధినేత వైఎస్ జగన్ ఓర్వలేకున్నారని కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమినేని సురేంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మళ్లీ వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం వస్తుందని కలలు కంటున్నాడని ఈ సైకోకు మరో 10 ఏళ్లు అవకాశం రాదని ఆయన ఆరోపించారు. రామగిరి మండలం లో పాపిరెడ్డి పల్లెకు వచ్చిన సందర్భంగా వైసీపీ నేత వైఎస్ జగన్ పోలీసులపై ఆరోపణ చేయడానికి ఆయన తప్పు పట్టారు. వైఎస్ జగన్ భద్రత కోసం భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తే వైసీపీ కార్యకర్తలు హెలికాప్టర్ పైకి దూసుకొచ్చారని, బుల్లి పోలీసులపై అబాండాలు వేస్తున్నారని ఆయన విమర్శించారు. రాజధాని అమరావతిలో తమ నేత చంద్రబాబు నాయుడు ఇల్లు కట్టుకుంటున్నాడని, అభివృద్ధి బాటలో తమ ప్రభుత్వం పని చేస్తోందని, చంద్రబాబు పాలను చూసి ఎందరో పెట్టుబడుదారులు ఇక్కడికి వస్తున్నారని, పెట్టుబడుదారులు ఇక్కడికి రాకుండా చేసేందుకే కుట్రలో భాగంగా వైఎస్ జగన్ సైకో ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వ పాలనపై నిందలు వేస్తున్నాడని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆక్రోసం వెళ్లగక్కారు.

**జగన్ పర్యటనలో 1100 మంది పోలీసులు – ఎమ్మెల్యే దగ్గుపాటి :** శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం లో వైసీపీ నేత, పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్ పర్యటనకు 1100 మంది పోలీసులను బందోబస్తు కోసం ఏర్పాటు చేశారని, అందులో హెలిపాడు వద్ద 250 మంది ఉన్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ వెల్లడించారు. ప్రతిపక్ష హోదా లేకున్నా ఒక మాజీ ముఖ్యమంత్రి అని భావించి తమ కూటమి ప్రభుత్వం వైఎస్ జగన్ పర్యటనలో పోలీసు బందోబస్తు భారీగా ఏర్పాటు చేస్తే మళ్లీ ప్రభుత్వం పై నిందలు వేయడం ఏంటి అని ఆయన మండిపడ్డారు. వైఎస్ జగన్ శవ రాజకీయాలు చేస్తున్నాడని, ఆయన తల్లికి, ఇద్దరి చెల్లెళ్లకు న్యాయం చేయలేదని , ఇలాంటి నాయకుని ప్రజలు విలేకరుల సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడుయదవ్, అడ్వకేట్ ఆదెన్న, తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనలో ఫాదర్ సేవలు ఆదర్శనీయం

### ఆర్డిటి సంస్థకు లక్ష రూపాయల విరాళం

### అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు ఉచిత మందులు పంపిణీ


ఆర్డిటి సంస్థకు లక్ష రూపాయల విరాళం అందజేస్తున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్

**కళ్యాణదుర్గం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

అనంతపురం జిల్లాలో పేదరిక నిర్మూలన కోసం స్వచ్ఛంద సంస్థ ఆర్డిటి వ్యవస్థాపక అధినేత విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ చేపట్టిన పథకాలు అందరికీ ఆదర్శమని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫాదర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు


అనారోగ్యానికి ఉచిత మందులు అందజేస్తున్న దృశ్యం

అర్పించారు. అనంతరం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్ మాట్లాడుతూ కాను చిన్నతనములో ఆర్డిటి స్కూల్లో విద్యార్థిగా చదువుకున్నానని, ఆర్ డి టి అందించిన విద్య ప్రోత్సాహంతో తాను ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తి చేపట్టినట్లు తెలిపారు. ఫాదర్ ఫెర్రర్ ఇచ్చిన స్ఫూర్తితో స్పందించుసాయఅందించు అనే నినాదంతో తాను కూడా పేదలకు విద్యా, వైద్య పరంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫెర్రర్ జయంతి సందర్భంగా ఆర్డిటి సంస్థకు కృతజ్ఞతతో తన వంతు విరాళంగా లక్ష రూపాయల చెక్కును ఆర్డిటి సంస్థ అసోసియేట్ డైరెక్టర్ మంచూ ఫెర్రర్ అందజేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా బోరంపల్లి గ్రామానికి చెందిన మహేంద్రకు రూ.12 వేలు, పి వెంకటంపల్లి చిన్న కు రూ.10 వేలు అనారోగ్య చికిత్సల కోసం ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డిటి సంస్థ అధినేత మంచూ ఫెరర్ మాట్లాడుతూ సేవాగుణంతో సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న బద్దె నాయక్ సేవా గుణాన్ని ప్రశంసించారు. సమాజంలో బద్దే నాయక్ లాంటి సేవా గుణం కలిగిన యువకులు సాటి మనిషికి సహాయం చేసే మనస్తత్వాన్ని అలవర్చు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సురేష్, హరీష్, అబ్దుల్, వెంకటేశులు ,కంబాల తిమ్మారెడ్డి ,ఈరన్న ,ఎమ్మెస్ రాయుడు ,సాయినాథ్ మహాలింగ ,వెంకటం పల్లి నుండి వచ్చిన 50 స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిషన్లకు, ప్లంబర్లకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదు...!

### రేపు మున్సిపల్ కార్యాలయం వద్దధర్నా...!


మాట్లాడుతున్న సీపీఐ నాయకులు ముసుగుమధు

**ధర్మవరం, ఏప్రిల్ 9(ప్రభాతవార్త)**

ధర్మవరం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఈనెల 11న శుక్రవారం నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగుమధు, చేతివృత్తిదారులసమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు జింకాచలపతి, పిలుపు నిచ్చారు. ఈ మేరకు స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు..6502 సర్వేనెంబరులో జరిగిన అవినీతి అక్రమాలపై అనేక సార్లుప్రభుత్వ అధికారుల దృష్టికితీసుకెళ్లి అనర్హులైన వారు డూప్లికెట్ పట్టాలు చేయించుకుని కట్టడాలు నిర్మిస్తున్నారన్నారు. వారి పట్టాలను వెంటనే తొలగించి నిజమైన ప్లంబర్ కార్మికులకు న్యాయం చేయాలని ఆర్జీ తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్ దృష్టికి

# శ్రీరామిరెడ్డి త్రాగునీటి కార్మికుల నాల్గవ రోజు సమ్మె

**కణేకల్లు, ఏప్రిల్ 09 ప్రభాతవార్త:**


ర్యాలీ నిర్వహిస్తున్న శ్రీరామిరెడ్డి కార్మికులు

శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం నీటి కార్మికులు తమ సమస్యల తీర్చాలంటూ స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లి ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా సభ్యులు నాగరాజు, శ్రీరామిరెడ్డి సంఘం పథకం జిల్లా కార్యదర్శి రాము, మండల నాయకులు శివకుమార్, ప్రకాష్, ఆంజి, ఉప రాజశేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫాదర్ ఫెర్రర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాంచో ఫెర్రర్

**కణేకల్లు, ఏప్రిల్ 09 ప్రభాతవార్త:**


జయంతి వేడుకల్లో పాల్గొన్న మాంచో ఫెర్రర్

కణేకల్లు మండల పరిధిలోని గెనిగేర గ్రామం రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫాదర్ ఫెర్రర్ 105వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ విచ్చేసి ఫాదర్ ఫెర్రర్‌కి నివాళులర్పించారు. మేజర్ గ్రామ పంచాయితీ ఎర్రగుంట గ్రామ సర్పంచ్ వన్నూరమ్మ దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి ఫాదర్ ఫెర్రర్ కు నివాళులర్పించారు. వైసీపీ మండల కార్యదర్శి హనుమంతు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఫాదర్ ఫెర్రర్ 105వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనాధ పిల్లల చదువుల సహాయార్థం కోసం తమ వంతు చందాగా రెండు వేల రూపాయలను సంస్థ వారికి అందజేశారు.

## కుట్టు శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

శింగనమల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కుట్టు శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశం కల్పిస్తోందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. ఆమె బుధవారం మండల కేంద్రంలో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ సహకారంతో వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు ఉచిత కుట్టు శిక్షణ ఎంతో ఉపయోగడపుతుందని, నేటి రోజుల్లో కుటుంబ పోషణలో మహిళల పాత్ర చాలా కీలకమన్నారు. నియోజకవర్గానికి కూటమి ప్రభుత్వం తరుపున 500 కుట్టు మిషన్లు మంజూరు అయ్యాయని, రాబోయే రోజుల్లో మరిన్ని కుట్టు మిషన్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భాస్కర్, తహశీల్దారు బ్రహ్మయ్య, జిల్లా పరిశ్రమల అధికారి రవినాయక్, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, మాజీ జడ్పిటిసి శాలిని, నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, లాయర్ ఈశ్వర్‌రెడ్డి, ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ, చితంబర దొర, మాసుల్ చంద్రమోహన్, గోరంట్ల మారుతినాయుడు, కొట్టాల సురేష్, సుధీర్‌రెడ్డి, నాగభూషణం, రమణయాదవ్, శంకర్‌నారాయణ, బిజెపి మండల కన్వీనర్ ఓబిరెడ్డి, సి.వెంకటేష్, అనిల్, జడేజా, రాజాబాబు, సిడిపిఓ ఉమా శంకరమ్మ, మండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొడిమి జర్నలిస్ట్ కాలనీలో ఏప్రిల్ 26 నుంచి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం

- ఎపిడబ్ల్యూజెయు రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



మచ్చా రామలింగారెడ్డి

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఎపిజెడిఎస్) ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతో అనంతపురం రూరల్ మండలంలోని కోడిమి గ్రామం కొడిమి జర్నలిస్ట్ కాలనీలో మచ్చా క్రికెట్ అకాడమీలో ఏప్రిల్ 26వ తేదీ నుంచి జిల్లాలోని క్రికెట్ నేర్చుకోవాలని క్రికెట్ లో ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆసక్తి ఉన్న చిన్నారులు జర్నలిస్టుల పిల్లలకు బాలురకు, మహిళా క్రికెట్ పై ఆసక్తి ఉన్న చిన్నారులకు ప్రత్యేక వేసవి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎపిడబ్ల్యూజెయు రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. జిల్లాలో రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి క్రికెటర్లను తయారు చేయడమే లక్ష్యంగా ఆసక్తి గల యువ క్రికెటర్లకు క్రికెట్ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న పిల్లలను, వర్కింగ్ జర్నలిస్టు పిల్లలను ఉత్తమ క్రికెటర్లను తయారు చేయాలన్న లక్ష్యంతో వారికి మంచి శిక్షణ ఇచ్చి క్రికెటర్లుగా తయారు చేయాలన్న ఉద్దేశంతోనే జిల్లాలోని ప్రతిభ ఉన్న జర్నలిస్టు పిల్లలను, ఆసక్తి ఉన్న యువ క్రికెటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. క్రికెట్ నేర్చుకోవాలని ఆసక్తి గలవారు ఆధార్ కార్డు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈనెల 22 తారీకులోపు కె.విజయరాజు ఎపిజెడిఎస్, ఎపిడబ్ల్యూజెయు జిల్లా కార్యదర్శి కొడిమి జర్నలిస్ట్ కాలనీలో అప్లికేషన్లు ఇవ్వాలని సెల్ నెంబర్ 9490062555 ఇతర వివరాలకు సంప్రదించవచ్చునని మచ్చా రామలింగారెడ్డి తెలిపారు.

## ఫాదర్ ఫెర్రర్ సేవలు చరిత్రలో నిలిచిపోతాయి

- డా.సామ్రాట్ కే.బి.మధు



ఫాదర్ విన్సెంట్‌ఫెర్రర్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

105వ జయంతి శుభాకాంక్షలతో ఆంధ్రప్రదేశ్ లోని ఎడారి ప్రాంతమైన అనంతపురం జిల్లాను ముందుగా విన్సెంట్ ఫాధర్ ఫెర్రర్ గుర్తించి కేంద్ర ప్రభుత్వంతో అనుమతిపొంది ఆంధ్రప్రదేశ్ అనంతపురంజిల్లాకు వచ్చిన సందర్భంగా కొంతమంది స్వార్ధ పరులు ఎస్సీ, ఎస్టీ బడు గుబలహీన వర్గాలు అభివృద్ధి చెందకుండా స్పెయిన్ నుండి వచ్చిన ఫెర్రర్ గోబ్యాక్ అంటూ జిల్లాకు రాకుండా పంపించాలని కుట్రచే స్తే అధిక జనాభాగల ఎస్సీ, ఎస్టీ లకువిద్య, సంక్షేమం, రైతులకు పండ్లతోటల అభివృద్ధి, గృహనిర్మాణం, మహిళా పొదుపుసంఘాల అభివృద్ధి, వర్షపునీటిని నిలువచేసే చేక్ డ్యామ్‌ల నిర్మాణం, హాస్పిటల్స్ నైపుణ్య శిక్షణ వివిధ అభివృద్ది సంక్షేమ పతకాలను బడుగు బలహీనవర్గాలను అభివృద్ధి చేసి ప్రభుత్వంతోపాటు పోటీ పడి పనిచేసిన ఫెర్రర్‌గారికి యం.ఆర్.పి.యస్, యం.యస్.పి, వి.హెచ్.పి.యస్ ఆధ్వర్యంలో విన్సెంట్ ఫాధర్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగానివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డా.సామ్రాట్ మధు, డా.ఓ.పెద్దన్న, జెగ్గుల స్వతంత్రకుమారి, రేకుల కుంటరామాంజి, మారుతీ, కుళ్లాయప్ప, జయరాం, గగన్, నాగరాజు, ఎర్రిస్వామి, పద్మ, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మంఛోఫెర్రర్‌కు చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జన్మదినం సందర్భంగా అనంతపురం అశోక్ నగర్ ఇండోర్ స్టేడియం అసోసియేషన్ సభ్యులు ఈరోజు ఉదయం ఆర్డిటి నందు విశాల ఫెర్రర్ మంచో ఫెర్రర్‌ని కలిసి అసోసియేషన్, మిత్రబృందం తరపున రూ.22 వేలు చెక్కును విరాళంగా అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, డీఎస్ఎ ఇండోర్ స్టేడియం అధ్యక్షులు గోవర్ధన్ శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, రామకృష్ణారెడ్డి, ట్రెజరర్ చల్లా రామాంజనేయులు, సెక్రటరీ లక్ష్మినరసప్ప, మిత్రుడు కాటమయ్య మంచో ఫెర్రర్ గారిని కలిసి చెక్కును అందజేశారు.

## అనంతపురం నగరాన్ని సమస్యలకు నిలయంగా మార్చారు

- మీ ఇంటికిమీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

ఐదేళ్ల వైసిపి పాలనలో అనంతపురం నగరాన్ని సమస్యలకు నిలయంగా మార్చారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ 12వ డివిజన్‌లో ఆయన మీ ఇంటికిమీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ జనబలం బాబాతో పాటు మున్సిపల్ కమిషనర్ బాలా స్వామి ఇతర అధికారులతో కలిసి..ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన సమస్యల్లో కొన్నింటికి అక్కడక్కడే పరిష్కారం చూపించారు. మరికొన్నింటిని నిర్దిష్ట కాల వ్యవధిలో పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో ప్రధానంగా డ్రైనేజీ సమస్య కనిపిస్తోందని..దీనికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారానే తగిన పరిష్కారం చూపించబోతున్నట్లు తెలిపారు. ఇందుకోసం 750 కోట్లతో ప్రణాళిక చేసినట్లు వివరించారు. మరోవైపు డంపింగ్ యార్డ్ సమస్య కూడా ఎక్కువగా ఉందని..దీనిని అక్టోబర్ రెండు లోపల పూర్తిస్థాయిలో చెత్తను అక్కడి నుంచి తరలిస్తామన్నారు. వర్షాల సమయంలో నడిమి వంక, మరువవంక ప్రాంతాల్లోని కాలనీలు నీట మునుగుతున్నాయని ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం కోసం 88 కోట్ల రూపాయలతో అంచనాలు కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మాజీ కార్పొరేటర్లు రంగాచారి, కార్పొరేటర్ బాలాంజనేయులు, సరిపూటి రమణ, గుర్రం నాగభూషణం, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, పావురాల శేఖర్, పలు కార్పోరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, పోతుల లక్ష్మీనరసింహులు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగు యువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిఎన్టియుసి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మోహన్ కుమార్, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు మనోహర్, టిడిపి నాయకులు బండి కాశీ విశ్వనాథ్, నాయుడమ్మ, కట్టుబడి బాబాజీ, ఇషాక్, వెంకటేశ్వర రెడ్డి, దాడి మల్లికార్జున, మహిళా నాయకులు వడ్డే భవాని, మంజుల, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూడేరు ఏపీవోగా పోలేరయ్య



పోలేరయ్య

కూడేరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

ఉపాధి హామీ ఏపీవోగా పోలేరయ్య బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో బుక్కరాయసముద్రం మండలంలో ఏపీఓగా విధులు నిర్వహిస్తుండే వారు. ప్రస్తుతం ప్రభుత్వ అధికారుల బదిలీలో భాగంగా కూడేరు మండలానికి నియమించడం జరిగింది. ఇంతకుముందు ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న ఏపీవో తులసీ ప్రసాద్ ఉరవకొండ మండలానికి బదిలీ కావడం జరిగినది.

## మండల వ్యాప్తంగా ఫాదర్ ఫెర్రర్ జయంతి వేడుకలు





ఫాదర్ విన్సెంట్ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యాలు

కూడేరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాల్లో ఫాదర్ జయంతి వేడుకలను బుధవారం ఘన ంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చోళసముద్రం, జయపురం, కరుట్లపల్లి, కూడేరు గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశంకు హ్యూమన్ రిజినల్ డైరెక్టర్ నిరంజన్, ఏటీఎల్ నల్లపరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. మండలంలో ప్రతి గ్రామంలో ఫాదర్ ఫెర్రర్ జయంతి వేడుకలను ప్రజలు స్వచ్చందంగా నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాలో సంస్థ అనేక సేవా కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. మంచి పని చేసినప్పుడు. ఈ కార్యక్రమం ప్రాము ఖ్యతను తెలుసుకొని ఎంతోమంది వ్యాపారవేత్తలు. ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగ స్తులు, నాయకులు స్పందించి విరాళాలు అందివ్వడం సంతోషమన్నారు. విరా ళాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞలు తెలిపారు. మరింత మంది ఈ కార్య క్రమంలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల్లో హుండీలను పంపిణీ చేశారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లోని ప్రజలు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్ర పటాన్ని ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సంఘాలు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిఇఓకు కృతజ్ఞతలు తెలిపిన నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ నేతలు



డిఇఓను, అసిస్టెంట్ కమిషనర్‌లను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

2024-25 సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణ, పరీక్షల మూల్యాంకనం విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించినందుకు జిల్లా విద్యశాఖాధికారి డీఈఓ ప్రసాద్ బాబు, అసిస్టెంట్ కమిషనర్ గోవింద నాయక్‌లను నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ నేతలు అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, బాల సుబ్రహ్మణ్యం, మహబూబ్ ఖాన్, కలందర్, ఎస్.ఎల్.టి.ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్లపర్తి శివానందరెడ్డి, ఆదిశేషయ్య, తిమ్మప్ప, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డేగవత్ రవీందర్ నాథ్, హెచ్ఎం పురుషోత్తం బాబు, బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

## నిబద్ధతతో విధులు నిర్వర్తించండి

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ



ప్రమోషన్ ఉత్తర్వులు అందిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

పదోన్నతులు పొందిన ఉద్యోగులు నిబద్ధతతో పని చేయాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ఉద్యోగులకు సూచించారు. జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తున్న 10 మంది జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పిస్తూ జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ చేతులు మీదుగా ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. తమ పాలక వర్గ హయాంలో అటెండర్ల స్థాయి నుంచి ఎంపిడిఓ స్థాయి వరకు ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు కల్పించే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగులు నిబద్ధతతో పని చేసి సంస్థకు గుర్తింపు తీసుకురావాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా సుశీలాదేవికి పెనుకొండ సబ్ డివిజన్ పిఆర్ క్యాసి విభాగానికి, రమాదేవిని చిలమత్తూరు ఎంపిడిఓ కార్యాలయానికి, అరుణ శ్రీని యల్లనూరు మండల పరిషత్ కార్యాలయం, సహినాబేగం రొద్దం ఎంపిడిఓ కార్యాలయానికి, రవీంద్రను పిఆర్‌పిఎయు పుట్టపర్తి డివిజన్‌కు, మాధవిను అనంతపురం జిల్లా పరిషత్‌కు, సుబ్రహ్మణ్యంను లేపాక్షి ఎంపిడిఓ కార్యాలయానికి, ఉమా మహేశ్వర్‌రెడ్డిని గుత్తి ఆర్‌డబ్ల్యూఎస్ సబ్‌డివిజన్‌కు, విశ్వనాథ్‌ను మడకశిర పిఆర్ఐ సబ్ డివిజన్‌కు, మహేష్‌ను కణేకల్ ఎంపిడిఓ కార్యాలయానికి పదోన్నతులపై నియమిస్తూ ఉత్తర్వులను అందించారు. కార్యక్రమంలో జడ్పి సిఇఓ రామచంద్రారెడ్డితోపాటు కార్యాలయ ఏఓలు, సిబ్బంది పాల్గొన్నారు. పదోన్నతులు పొందిన సిబ్బంది జడ్పి చైర్మన్, సిఇఓలను సన్మానించారు.

## పవన్‌కళ్యాన్ కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి



ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో జనసైనికులు

పామిడి, ఏప్రిల్ 09 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేనపార్టీ అధినేత పవన్‌కళ్యాన్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని జనసేనపార్టీ అధ్యక్షులు ధనుంజయ, నాయకులు కత్రిమల సుబ్బు ఆకాంక్షించారు. సింగపూర్‌లోని పాఠశాలలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో అక్కడ విద్యనభ్యసిస్తున్న మార్క్ శంకర్‌కు గాయాలవ్వటం భాదాకరం అంటూ చిన్నారి పూర్తి ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని బుధవారం జనసేనపార్టీ శ్రేణులు పట్టణంలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అధినేత కుమారుడు మార్క్ శంకర్ అగ్నిప్రమాద ఘటనలో గాయపడిన విషయం మమ్మల్నెంతగానో కలచివేసిందని తెలిపారు. రాజకీయంగా ఇటు సినీరంగం ప్రత్యేకించి స్వతహాగా పవన్‌కళ్యాన్ చేస్తున్న సేవా కార్యక్రమాలే తన చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు శ్రీరామరక్షగా నిలిచాయన్నారు. చిన్నారి మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆయనకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో జనసైనికులు శరత్, జగదీష్, లాలుస్వామి, షేక్షావలి, వడ్డే రాము, నక్కల రామాంజనేయులు, మురళీమోహన్, అనీల్‌కుమార్, జమీర్‌బాషా, ఖాజావలి పాల్గొన్నారు.

## శ్రీపతి లేని లోటు పూడ్చలేనిది

- జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.గేయానంద్



మాట్లాడుతున్న జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.గేయానంద్

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

శ్రీపతి రూపంలో ప్రజా సైన్స్ ఉద్యమం ఒక విలువైన కార్యకర్తను కోల్పోయిందని, ఆయన లేని లోటు పూడ్చలేనిదిని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.గేయానంద్ తెలియజేశారు. జెవివి నగర కమిటీ ఆధ్వర్యంలో సంగమేష్‌నగర్‌లోని కార్యాలయంలో బుధవారం శ్రీపతి సంతాప సభను రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ సాకే భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా శాస్త్రీయ దృక్పథం కోసం జరిగిన ప్రజాసైన్స్ ఉద్యమంలో శ్రీపతి చాలా చురుకుగా పాల్గొనేవారిని అనేక బాధ్యతలను కూడా నిర్వహించి జెవివి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. కావున ఆయన ఆశయాల కోసం మనం ఎంతో కృషి చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెవివి మాజీ రాష్ట్ర అధ్యక్షులు రంగన్న , ఐద్వా రాష్ట్ర నాయకులు సావిత్రమ్మ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి లింగమయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్,జెవివి జిల్లా నాయకులు డాక్టర్ పి.ప్రసూన, హమ్మద్ జిలాని,రామిరెడ్డి వీరరాజు,తిరుపాలు,ముత్యాలు లక్ష్మీనారాయణ, ప్రసాద్, రాధా,గోపాల్ ఘవేంద్ర శ్రీపతి మిత్రులు సానుభూతిపరులు సహచరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చేతులు మీదుగా గర్భవతులకు సీమంతాలు

శింగనమల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



గర్భవతులకు కానుకను అందిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో మంగళవారం నుంచి జరుగుతున్న ఈపోషణ పక్షోత్సవాల కార్యక్రమాలలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చేతులు మీదుగా గర్భవతులకు సీమంతాలు, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు బరువు వేయడం, రెండు సంవత్సరాలు ఉన్న వారికి బరువులు, ఎత్తులు తీసి వారి పెరుగుదల పర్యవేక్షణ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఉమా శంకరమ్మ, సూపర్‌వైజర్లు కౌశల్య, ధనలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు గర్భవతులు పాల్గొన్నారు.



## గ్రామంను పరిశుభ్రంగా ఉంచాలి



పంచాయతీ కార్మికులు చెత్తను శుభ్రం చేస్తున్న పనులను పరిశీలిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, ఏప్రిల్ 09

అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామంను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ కార్మికులకు తెలిపారు. బుధవారం పంచాయతీలోని ఆర్డిటి స్టేడియం సమీపంలో కార్మికులు చెత్త ను శుభ్రం చేస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు గ్రామంలోని వీధులు శుభ్రం చేసి, ప్రజల నుంచి చెత్త సేకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ పంచాయతీ కార్మికులకు తెలియజేశారు. అదే విధంగా గ్రామపంచాయతీ లో ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాలువులు, వీధులు శుభ్రం చేస్తూ పరిసరాలను పరి శుభ్రంగా ఉంచి గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడా లన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరును పరిశుభ్రంగా ఉంచాలి

- ఈ ఓ ఆర్ డి వెంకటనాయుడు



ఆకుతోటపల్లిలో చెత్త సేకరణను పరిశీలిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, ఏప్రిల్ 09

అనంత రూరల్ మండలం ఆకుతోటపల్లి గ్రామంను పరిశుభ్రంగా ఉంచాలని ఈ ఓ ఆర్ డి వెంకట నాయుడు, పంచాయతీ కార్యదర్శి కి, కార్మికులకు తెలిపారు. బుధవారం ఆకుతోటపల్లి పంచాయతీ లో ని ప్రజల నుంచి కార్మికులు చెత్త సేకరణను సర్పంచు కార్యదర్శి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు గ్రామంలోని వీధులు శుభ్రం చేసి, ప్రజల నుంచి చెత్త సేకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఈ ఓ ఆర్ డి వెంకట నాయుడు, పంచాయతీ కార్యదర్శి అశోక్ బాబుకి, పంచాయతీ కార్మికులకు తెలియజేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ లో ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాలువులు, వీధులు శుభ్రం చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## రాచానపల్లిని పరిశుభ్రంగా ఉంచాలి



పంచాయతీ కార్మికులు చెత్త సేకరణ పరిశీలిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, ఏప్రిల్ 09

అనంత రూరల్ మండలం రాచనపల్లి గ్రామంను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ కార్మికులకు తెలిపారు. బుధవారం పంచాయతీ లో ని పంచాయతీ కార్మికులు చెత్త సేకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు గ్రామంలోని వీధులు శుభ్రం చేసి, ప్రజల నుంచి చెత్త సేకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ పంచాయతీ కార్మికులకు తెలియజేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ లో ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాలువులు, వీధులు శుభ్రం చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పాపంపేటలో మట్టి రోడ్లు ఏర్పాటు

పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబు

అనంతపురం రూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



మట్టి రోడ్డు పనులను పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబు

అనంతపురం రూరల్ మండలం ఏ నారాయణ పురం పంచాయతీ, పాపంపేటలో మట్టి రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని ఆ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబు తెలిపారు. బుధవారం ఆయన మట్టి రోడ్లో ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పాపంపేటలోని రోడ్ లేని ఏరియాలలో మట్టి రోడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పాపంపేటలో పంచాయతీ నిధులతో రోడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఆలమూరును పరిశుభ్రంగా ఉంచుదాం

అనంతపురం రూరల్, ఏప్రిల్ 09,ప్రభాతవార్త




పంచాయతీ కార్మికులు చెత్త సేకరణను పరిశీలిస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలం ఆలమూరు గ్రామంను పరిశుభ్రంగా ఉంచడమే మా ధ్యేయం పంచాయతీ కార్య దర్శి గోవిందరాజులు తెలిపారు. బుధ వారం పంచాయతీ లో పంచా యతీ కార్మికులు ఇంటిం టికి వెళ్లి చెత్త సేకరిస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు గ్రామంలోని వీధులు శుభ్రం చేసి, ప్రజల నుంచి చెత్త సేకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శి గోవిందరాజులు పంచాయతీ కార్మికులకు తెలియజేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ లో ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాలువులు, వీధులు శుభ్రం చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

## ప్రజా గ్రీవెన్స్‌లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి


అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి టౌన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

ఎక్కడ చూసినా ఆస్తి తగాదాలే ప్రధాన సమస్యగా ఉన్నాయని వాటి పరిష్కారానికి ఇరువర్గాలు రాజీ మార్గంతో ప్రత్యేకంగా కృషి చేయాలని కోరారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం కొత్తచెరువు, బుక్కపట్నం మరియు పుట్టపర్తి మండలాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులతో కలిసి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలు పై నేరుగా ప్రజలు ఇచ్చిన అర్జీలు వారు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, భూ సమస్యలకు రాజీమార్గమే శాశ్వత పరిష్కారం అన్నారు. చిన్నచిన్న సమస్యలకు పంతాలకు పోయి పట్టుదలతో కోర్టులకు వెళితే జీవితాంతం న్యాయం కోసం న్యాయస్థానం , పోలీసుల చుట్టూతిరిగి ఆర్థికంగా బాగానష్టపోయే అవకాశం ఉందన్నారు. ఒకే కుటుంబంలో జన్మించిన అన్నదమ్ములు, ఆడబిడ్డలు పంతాలకు పట్టింపులకుపోయి భూ సమస్యలను జీవితమంతా పెద్దదిగా చేసుకొని కోర్టుకు వెళ్లి రక్తసంబంధాలు దూరం చేసుకొనే పరిస్థితులు రాకుండా చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో భూసమస్యలులేకుండా పోలీసుల సహకారంతో రెవిన్యూ యంత్రాంగం న్యాయబద్ధంగా భూ పరిష్కారం చేయాలని కోరారు. నియోజకవర్గంలో ఎక్కడ త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక సంస్థల నిధులను త్రాగునీటికి మాత్రమే ఉపయోగించేలా స్థానిక సర్పంచులకు స్థానిక ఎంపిడిఓ లు ఈఓఆర్డి లు తగిన ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా కొత్త బోర్లు పైపులైన్లు, త్రాగునీటి కి 24 విద్యుత్ సరఫరా సక్రమంగా అమలు చేసేలా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నీటి సౌకర్యం లేని గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి ప్రజలకు నీటిని అందించాలని కోరారు. గ్రామాల్లో కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి భూగర్భ జలాలు పెంపొందించే పనులు చేపట్టాలని జాతీయ గ్రామీణ నీటి యాజమాన్య సంస్థ అధికారులకు సూచించారు. ఇల్లు లేని నిరుపేదలు ఉంటే గ్రామ సచివాలయంలో అన్ లైన్ చేసుకోవాలని సూచించారు. ఇంటి పట్టాలు లేని పేదలకు ప్రభుత్వం త్వరలో పట్టాలు మంజూరు చేస్తుందని తెలిపారు. రెవిన్యూ సమస్యలపై 67, ఉపాధి హామీపై 12, హౌసింగ్ సమస్యలపై 22, త్రాగునీటిపై 16, భూ తగాదాల సమస్యపై 9 , ఇతర సమస్యలపై 36 అర్జీలు ప్రజల నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి రఘునాథరెడ్డి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు పుట్టపర్తి తహసీల్దార్లు నీలకంఠ రెడ్డి ,కళ్యాణ్, పుట్టపర్తి రూరల్ సీఐ సురేష్, పట్టణ సిఐ సునీత ,మండలాల ఎంపీడీవోలు నాగేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, నటరాజ్ మెడికల్ ఆఫీసర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, ఎన్ఆర్ఈజీఎస్, ఏపీవోలు, ఏపీ డి వ్యవసాయ అధికారులు, హార్టికల్చర్ ఆఫీసర్ నవీన్, హౌసింగ్ డిఇ రమణారెడ్డి, డిఆర్డిఏ వెలుగు ఏపీఎం ,సీసీలు మిత్ర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం..!

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,



బాధ్యతగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా ప్రజా వేదికలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**మడకశిర టౌన్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తీర్చేందకే మండలంలోని వివిధ శాఖల అధికారుల సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు. పట్టణంలోని ఆర్ అండ్‌బి విశ్రాంతి భవనంలో బుధవారం ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి ప్రజా సమస్యల పరిష్కారవేదిక నిర్వహించి ప్రజలనుంచి సమస్యల అర్జీలను స్వీకరించారు. ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేరాజు, మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ ప్రజలు భూసమస్యలు ఇంటి పట్టా, విద్యుత్తు సమస్యలు,వివిధ సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను సమర్పించారు. సమస్యలను ఆయా శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి అన్ని మండల కన్వీనర్లు, జడ్పిటిసి సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని విమర్శిస్తే సహించేది లేదు..!!

- నాయకులను ఉసిగొల్పే నైజం చంద్రబాబుకు లేదు
- ఎవరిని అంతమొందిచాలన్న మనస్తత్వం అయనది కాదు
- శత్రువునైనా క్షమించే గుణం పెద్దాయనది
- ప్రజలకు మేలు చేయడమే ఆయనకు తెలుసు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం


శాశ్వత సభ్యత్వ కార్డు అందుకుంటున్న టిడిపి పట్టణాధ్యక్షులు బండారు ఆనంద్

**గుంతకల్లు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విమర్శిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. నాయకులను ఉసిగొల్పే నైజం చంద్రబాబుకు లేదన్నారు. ఎవరిని అంతమొందించాలన్న మనస్తత్వం ముఖ్యమంత్రిది కాదన్నారు. ఇతర పార్టీలను తొక్కాలన్న ఆలోచన ఆయనకు లేదన్నారు. శత్రువునైనా క్షమించే గుణం పెద్దాయనదని, రాష్ట్ర ప్రజలకు మేలు చేయడం మాత్రమే ఆయనకు తెలుసన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అప్పటి పరిస్థితుల కారణంగా పార్టీని వీడి 2024 ఎన్నికలకు ముందు మళ్లీ పార్టీ కండువా కప్పుకొని ఆయనను మూడుసార్లు వ్యక్తిగతంగా కలిసినప్పుడు ఆయన వ్యవహరించిన తీరు ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. రాప్తాడు పర్యటనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిని అనవసర విభేదాల్లోకి లాగడం సమంజసం కాదన్నారు. ప్రజలకు మేలు చేయడంలో వైసిపి నాయకులు ముఖ్యమంత్రిని చూసి నేర్చుకోవాలన్నారు. చంద్రబాబును విమర్శిస్తే వైకాపాకు 2024లో పట్టిన గతే మళ్ళీ పడుతుందని హెచ్చరించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి ముందుకెళుతున్నారన్నారు. త్వరలోనే తల్లికి వందనం కూడా అమలు చేస్తామన్నారు. ప్రధానంగా ఎన్నికలకు ముందు బిసి గర్జన సభలో తనకు మాట్లాడడానికి మైకు ఇవ్వబోతూ విభేదాలు మాట్లాడొద్దని చెప్పడం ఆయన పెద్దరికానికి నిదర్శనమని గుర్తు చేసుకున్నారు.

**సభ్యత్వ కార్డులు పంపిణీ :**

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను కార్యకర్తలకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు సభ్యత్వ కార్డులు భరోసానిస్తాయన్నారు. నియోజకవర్గంలో 63 వేల సభ్యత్వాలను నమోదు చేయడం నాయకుల కృషికి నిదర్శనమని కొనియాడారు. ఈ సందర్భంగా వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడిన వారికి పార్టీలో ఖచ్చితంగా ప్రాధాన్యత కల్పిస్తామని కార్యకర్తలు, నాయకులకు ఎమ్మెల్యే భరోసానిచ్చారు. అలాగే దేశంలోనే ఒక కోటి 50 లక్షలు సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశమేనన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, నాయకులు ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, కౌన్సిలర్లు ఉడుదాల ప్రభాకర్, తలారి మస్తానప్ప, మాజీ కౌన్సిలర్ అంజి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

వైసిపి నేత జగన్‌మోహన్‌రెడ్డి పోలీసులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఆమె పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గం పాపిరెడ్డిపల్లి గ్రామ నివాసి లింగమయ్య మరణాన్ని రాజకీయం చేయడం జగన్‌మోహన్‌రెడ్డికి తగునా, మరణించిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించడంలో తప్పులేదు. కానీ వైసిపి పార్టీ ఉనికి కోసం పక్కా ఓడించిన ప్రజలపై కోపంతో ఆయన ఇష్టా రాజ్యంగా మాట్లాడుతున్న జగన్ బుద్ధి మారాలని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య పరిపాలన సాగుతున్న కూటమి ప్రభుత్వ సారధ్యంలో పోలీసులు నిష్పక్షపాతంగా పని చేస్తున్నారని పోలీసు శాఖలో కింది స్థాయి నుంచి అత్యున్నత స్థాయి వరకు మహిళలు పని చేస్తున్నారు. అధికారం కోల్పోవడంతో కోపంతో పోలీసులను బట్టలు ఊడదీసి కొడతం, ఉద్యోగాలు తీసివేస్తామని బెదిరింపు మాటలు ఒక మాజీ ముఖ్యమంత్రి స్థాయికి తగునా, జగన్ మాటిమాటికి పోలీసుల బట్టలు ఊడదీస్తామంటుంటే మహిళా పోలీసుల మనోభావాలు దెబ్బతిన్నాయని మహిళలను కించ పరుస్తున్న జగన్ పట్ల మహిళా లోకం అసహించుకుంటోందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధికి చేతనైతే చేయూతనివ్వాలి తప్పా రెచ్చగొట్టే మాటలు మానుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.


# మైక్రో ఆర్టిస్ట్ మహిత పెన్సిల్ లీడ్స్‌పై జీవిత చరిత్రలను చెక్కడం

## - 58 పెన్సిల్స్‌పై ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆత్మకథ

**అనంతపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త బ్యూరో**



ఆర్డిటి డైరెక్ అన్నే ఫెర్రర్, ఏఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి



చిత్రంలో అన్నే ఫెర్రర్

ప్రజలు పెన్సిల్‌తో రాయడం మర్చిపోయిన యుగంలో, ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లాలోని చిరాల నుండి వచ్చిన 24 ఏళ్ల అన్నం మహిత, పెన్సిల్‌లోని గ్రాఫైట్ లీడ్‌పై అక్షరాలు, బొమ్మలను చెక్కే కళలో ప్రావీణ్యం సంపాదించింది. బుధవారం గ్రామీణాభివృద్ధి ట్రస్ట్ (ఆర్‌డిటి) వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 105వ జయంతి సందర్భంగా మహిత 58 పెన్సిల్స్‌పై ఫాదర్ ఫెర్రర్ జీవిత చరిత్రను చిత్రీకరించే పెద్ద కళాఖండాన్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నే ఫెర్రర్‌కు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అసియన్ ఫ్రాటెర్నా ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వై.వి.మల్లా రెడ్డి కూడా హాజరయ్యారు. బాలిక ఆలోచనాత్మక కళాఖండాన్ని అభినందిస్తూ, ఫెర్రర్ తన చదువును కొనసాగించమని మహితను కోరారు. ఆమెకు అవసరమైన ఏదైనా సహాయం అందించారు. పెన్సిల్ సీసంపై పిన్ సహాయంతో పగలగొట్టకుండా ఇన్ని పదాలను ఎలా చెక్కగలిగావు..? అని అన్నే ఫెర్రర్ ఆ అమ్మాయి ప్రతిభకు ముగ్ధురాలైంది. అనంతపురంలోని ఆర్‌డిటి క్యాంపస్‌లోని ఫాదర్ ఫెర్రర్ మ్యూజియంలో ఈ కళాఖండం చోటు చేసుకుంటుందని ఫెర్రర్ భార్య చెప్పారు. గత నాలుగు సంవత్సరాలుగా సమాజంలోని కొంతమంది స్ఫూర్తిదాయకమైన దిగ్గజాలకు ఆయన అంకితం చేసిన 25 అటువంటి సృష్టిలలో ఇది ఒకటి. మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, నెల్సన్ మండేలా, డోనాల్డ్ ట్రంప్, ఎన్.టి. రామారావు, సినీ నటుడు చిరంజీవి జీవిత చరిత్రలు వంటి ఇతర ప్రముఖ రచనలు (అన్నీ ఆంగ్లంలో చెక్కబడ్డాయి) ఉన్నాయని వారు తెలిపారు.

# వైయస్ జగన్ సత్యసాయి జిల్లా రామగిరి పర్యటన అత్యంత హాస్యాస్పదం

## ఫ్యాక్షన్ లేని జిల్లాలో మళ్లీ విధ్వంసం సృష్టించాలన్నదే జగన్ ఉద్దేశం

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

**పుట్టపర్తి టౌన్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలంలోని పాపిరెడ్డిపల్లి గ్రామంలో అనుకోకుండా జరిగిన సంఘటనను అడ్డం పెట్టుకొని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటన అత్యంత ఆశపదమని, ఫ్యాక్షన్ లేని జిల్లాలో మళ్లీ విధ్వంసం సృష్టించడానికి జిల్లాకు వచ్చినట్లు ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ రెండు కుటుంబాల మధ్య అనుకోకుండా జరిగిన సంఘటనను అడ్డం పెట్టుకొని హంగామా చేస్తూ రాజకీయ రంగు పులుముతూ నానా హంగామా చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.ఐదు కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసి వచ్చిన జగన్మోహన్ రెడ్డి బాధిత కుటుంబానికి ఎంత ఇచ్చి ఆదుకున్నాడన్నారు. ప్రకృతి విపత్తులు జరిగి లక్షలాదిమంది ఇబ్బందులకు గురైనప్పుడు,హత్యలు అత్యాచారాలు జరిగినప్పుడు స్పందించని జగన్మోహన్ రెడ్డి ఈ విషయంలో ఎందుకు స్పందించాడో అర్థం కావడం లేదన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ లను టార్గెట్ చేస్తూ వారిని ఇబ్బందులకు గురి చేయడానికి ఇక్కడికి వచ్చాడన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫ్యాక్షన్ ను పూర్తిగా నిర్మూలించారని, ఈ ప్రాంతంలో తిరిగి ఫ్యాక్షన్ కు జీవం పోయడానికి వచ్చినట్టు ఉందన్నారు. సొంత చెల్లెలకు, బాబాయ్ వివేకానంద రెడ్డి కుటుంబానికి న్యాయం చేయలేని జగన్ రెడ్డి లింగమయ్య కుటుంబానికి ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. ముందస్తు ప్రణాళికలో భాగంగా హెలిప్యాడ్ వద్దకు వైకాపా శ్రేణులు పెద్ద సంఖ్యలో చేరి అక్కడ గంధరగోళం సృష్టించాయని, రహదారి మార్గం గుండా వెళ్లడానికి మార్గం సుగుమం చేసుకొని పోలీసులపై నిందలు వేశారన్నారు. కోడి కత్తి, గులకరాయి డ్రామాలు లాగా హెలికాప్టర్ డ్రామాను ప్లే చేశారన్నారు. మాజీ ముఖ్యమంత్రి పర్యటనలో పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారని, అయితే జగన్మోహన్ రెడ్డి పోలీసుల బట్టలు ఊడదీస్తామని పేర్కొనడం సమంజసంగా లేదన్నారు.

# తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి...!

## ముస్సిపాలిటీలో స్మశానవాటిక అభివృద్ధికి ప్రణాళికలు-చేపట్టాలి

## చెరువుల అభివృద్ధికి అవసరమయ్యే నిధుల నివేధికలు సిద్ధం చేయాలి.

## అధికారుల సమీక్షలో మంత్రి సత్యకుమార్యాదవ్ వెల్లడి.


అధికారులతోసమీక్ష నిర్వహిస్తున్న మంత్రిసత్యకుమార్యాదవ్

**ధర్మవరం, ఏప్రిల్ 9(ప్రభాతవార్త)**

ప్రస్తుత వేసవికాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం మైనర్ ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ నీటిపారుదలశాఖ, ఎన్టీఆర్ హౌసింగ్ నిర్మాణాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశంనిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ..మైనర్ ఇరిగేషన్ శాఖ ద్వారా నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధి చేయడానికి ఎంత మేర నిధులు అవసరమో నివేదికలు సిద్ధంచేయాలని ఆయన సూచించారు. ప్రజలసంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేదిశగా ప్రతి శాఖ కూడా సక్రమంగా వ్యవహరిం చాలన్నారు. ముదిగుబ్బ మండలంలోని యోగివేమన రిజర్వాయర్ ప్రాజెక్టును దాదాపు రూ.60లక్షలతో పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 85 చెరువులలో అభివృద్ధి చేయడానికి 96 పనులు ఆమోదించి ప్రభుత్వానికి రూ.179.9లక్షలు నిధులు అవసరమని నివేదికలు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ట్రిబుల్ ఆర్వారా 21 చెరువుల అబివృద్ధి చేయడానికి రూ.795 లక్షల అవసరమని కేంద్రప్రభుత్వానికి నివేధికల సమర్పిం చామన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా పీఏబీఆర్ ద్వారా కాలువల ద్వారా 14 చెరువులు నీరు అందజేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో తాడిమర్రి, ముదిగుబ్బ, ధర్మవరంపట్టణంలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలో ఉన్న స్మశాన వాటిక అభివృద్ధి చేయడానికి హైదరాబాదులో ఉన్న మహాప్రస్తానం లాగా తీర్చిదిద్దడానికి అందుకు అనవరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేశ్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ మైనర్ ఇరిగేషన్ అధికారి విశ్వనాథరెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ అధికారి మల్లికార్జునప్ప, హౌసింగ్ అధికారి శంకరయ్య తదితర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# 15 రోజుల్లో పార్టీ పదవులు ప్రకటిస్తాం..ఎమ్మెల్యే దగ్గుపాటి

- పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పదవులు ఉంటాయి
- పార్టీ కోసం ఎవరు నష్టపోయారు.. ఎవరిపై కేసులు ఉన్నాయి.. అన్ని పరిశీలించాం
- పార్టీలో ఉన్నది టీడీపీ గ్రూపు మాత్రమే..ఎమ్మెల్యే దగ్గుపాటి


పార్టీ సభ్యత్వ కార్డులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి


కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

**అనంతపురం అర్బన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

నా గెలుపు కోసం పని చేసినా, చేయకపోయినా.. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి కేసులు ఎదుర్కొని, నష్టపోయిన వారందరికీ న్యాయం జరుగుతుందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. అనంతపురం అర్బన్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్‌తో పాటు పార్టీలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. పలు డివిజన్లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అలాగే పార్టీలో ఉన్న కొన్ని ఇబ్బందులను కూడా ఎమ్మెల్యేతో చర్చించారు. సీఐటీయూ నాయకులు నగరంలో ఉన్న సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నియోజకవర్గానికి కొత్తగా వచ్చిన తనను భారీ మెజార్టీతో గెలిపించారని..మీరు చూపిన అభిమానాన్ని ఎప్పటికీ మరువలేనన్నారు. ఈ సందర్భంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్డులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ లాంఛనంగా ప్రారంభించారు. గతంలో 23 వేలకు మించి సభ్యత్వం ఎప్పుడు జరగలేదని కానీ ఇప్పుడు 72 వేలకు పైగా పార్టీ సభ్యత్వాలు నమోదు చేసి చరిత్ర సృష్టించామన్నారు. 10 మంది స్వచ్ఛందంగా లక్ష రూపాయలతో శాశ్వత సభ్యత్వం తీసుకున్నారన్నారు. వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. డివిజన్లలో ఉన్న నాయకులంతా సమన్వయంగా పని చేసుకుంటూ ఈ సభ్యత్వాలు కార్డులను పంపిణీ చేయాలన్నారు. అలాగే కెవిఎస్‌లో కూడా ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలన్నారు. నామినేటెడ్ పోస్టులు జిల్లాలో అత్యధికంగా ఏడు మన నియోజకవర్గానికి వచ్చాయన్నారు. రాష్ట్రంలో ఎవరు ఇవ్వనన్ని బయోడేటాలు అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచి పంపించామన్నారు. అయితే ఎవరైనా పదవులు ఆశించి రాకపోతే.. తనను తప్పుగా అనుకోవద్దని కచ్చితంగా వారికి భవిష్యత్తులో న్యాయం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇంకా పార్టీ పదవులు ఇతర నామినేటెడ్ పోస్టులు ఉన్నాయని వాటిలో కచ్చితంగా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. మరోవైపు మరో నెల రోజుల్లో కడప జిల్లాలో తొలిసారి మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహానాడు కార్యక్రమానికి ఇప్పటినుంచే ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఇందులో అనంతపురం అర్బన్ నియోజకవర్గం సత్తా ఏంటో చూపించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కడియాల కొండన్న, మాజీ కార్పొరేటర్ రాజారావు, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపలహరి, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, కార్పొరేటర్ బాలాంజనేయులు, టిడిపి నాయకులు ఓంకార్ రెడ్డి, తాటి మధు, దాడి మల్లికార్జున, బోయ నాగరాజు, వేలూరు మారుతి నాయుడు, భక్తవత్సలం నాయుడు, మల్లెల దుర్గేష్, బోయపాటి బాలప్ప, ఈడిగ నాగభూషణం, తెలుగు మహిళలు వడ్డే భవాని, సుమలత, కంతా దేవి, అలివేలమ్మ, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బెలుగుప్పలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి, కలెక్టర్


ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి, కలెక్టర్

**బెలుగుప్ప, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నుల, శాసన సభల వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతపురం జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్‌లతో కలిసి 15వ ఆర్థిక సంఘ నిధులతో 1.70 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనంను మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. 50 లక్షలతో నిర్మించిన బ్లాక్ హెల్త్ యూనిట్ ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో మంత్రి, జిల్లా కలెక్టర్ మొక్కలను నాటి నీటిని పోశారు. నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో 17.71 లక్షలతో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద నిర్మించిన సిసి రోడ్లను మంత్రి, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఎస్సీ కాలనీ మహిళలు పూలు చల్లుతూ మంత్రికి స్వాగతం పలికారు. కాలనీలోని మహిళలు విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పయ్యావుల కేశవ్ పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి మహిళలకు పంచిపెట్టారు. అందులో భాగంగా తహశీల్దారు కార్యాలయం వద్ద ఉన్న మాజీ ముఖ్యమంత్రి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆవులన్న గ్రామంలో బిటి రోడ్డు మంజూరు చేయడం వల్ల గ్రామస్తులు, నాయకులు థ్యాంక్యూ ఎకనామిక్ మినిస్టర్ సార్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. కేంద్రానికి చేరుకున్న మంత్రికి భారీ గజమాలతో ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల కన్వీనర్ ప్రసాద్, మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, మాజీ వైస్ ఎంపిపి తిమ్మప్ప, రాధకృష్ణ తదితరులు పాల్గొన్నారు.